ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది 09.09.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ కొనసాగుతోంది. రాష్ట్రానికి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు ఓటింగ్ లో పాల్గొన్నారు.

2. గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని రాష్ట్ర హైకోర్టు తెలంగాణ పబ్లిస్ సర్వీస్ కమిషన్ ను ఆదేశించింది.

3. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు.

4. ప్రజాకవి, కాళోజీ నారాయణరావు జయంతిని ఈరోజు తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

**VP - ELECTION UPDATE**

ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఢిల్లీలో పోలింగ్ కొనసాగుతోంది. రాష్ట్రానికి చెందిన పలువురు ఎంపీలు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఈ ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉంది. ఎన్నికల్లో ఓటు వేసే ముందు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. కాగా , పోలింగ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదట తమ ఓటు వేశారు. కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, జితేంద్ర సింగ్, ప్రహ్లాద్ జోషి, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, జేడీఎస్ ఎంపీ, మాజీ ప్రధానమంత్రి హెచ్.డి. దేవెగౌడ , రాజ్యసభలో ప్రతిపక్ష నాయుకుడు మల్లిఖార్జు ఖర్గే , లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ తదితరులు ఓటు వేశారు. ఈ ఎన్నికలో ఎన్డీఏ తరపున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ , ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు

మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి పై పోటీ చేస్తున్నారు. పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. సాయంత్రం 6 తర్వాత ఓట్ల లెక్కింపు జరుగుతుంది.
(ఎన్ఎస్డీ/డెస్క్)

**<u>గ్రూప్ 1</u>**

గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాలని రాష్ట్ర హైకోర్టు తెలంగాణ పబ్లిస్ సర్వీస్ కమిషన్ ని ఆదేశించింది. మూల్యాంకనం సరిగ్గా జరగలేదని , తిరిగి నిర్వహించాలని దాఖలైన పిటిషన్లపై విచారించిన హైకోర్టు ఈ మేరకు ఈరోజు ఆదేశాలు జారీ చేసింది. మెయిన్స్ పరీక్షలు రాసిన అందరు అభ్యర్థుల అన్ని జవాబు పత్రాలను తిరిగి మూల్యాంకనం చేయాల్సిందేనని ఆదేశించింది. అది సాధ్యపడకపోతే మెయిన్స్ పరీక్షను తిరిగి నిర్వహించి, ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన అందరు అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని పేర్కొంది. ఈ ప్రక్రియ మొత్తం 8 నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు పేర్కొంది.
(MSL)

**<u>గ్రూప్-1 కేటీఆర్</u>**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి ప్రభుత్వానికి గుణపాఠం అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగిందని , ఇది వారి పోరాటానికి దక్కిన విజయమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్ష్యాలతో సహా విన్నవించినా , టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ తీర్పును వెంటనే అమలు చేసి , 8 నెలల్లోపు తిరిగి మూల్యాంకనం చేయాలని లేదా మెయిన్స్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని తారక రామారావు డిమాండ్ చేశారు.
(పీఎన్)

**<u>ఇందిరమ్మ ఇళ్లు-మంత్రి శ్రీహరి</u>**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర క్రీడలు , యువజన వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు ఆదేశించారు నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమై జిల్లాలో ఇళ్ల నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా వెనుకబడిందని , ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. ఇకపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

పిటిసి, MBNR

**<u>వరంగల్-ఓటరు జాబితా</u>**

వరంగల్ జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను రేపు విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. నేడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు.

(పీటీసీ వరంగల్)

**<u>జీఎస్టీ వాయిస్ బైట్ - వరంగల్</u>**

కేంద్రం ప్రభుత్వం ఇటీవల చేపట్టిన వస్తు సేవల పన్నుల సంస్కరణలు సామాన్య , మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని వరంగల్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సముద్రాల పరమేశ్వర్ అన్నారు. కొన్ని వస్తువులపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయడం పట్ల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆకాశవాణికి తెలిపారు.

(బైట్ ముద్రాల పరమేశ్వర్)

(పీటీసీ, వరంగల్)

బ్రేక్

**నల్లగొండ-ఓటరు ముసాయిదా**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నల్గొండ జిల్లాలోని ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాలను విడుదల చేసినట్లు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీనివాసరావు తెలిపారు.

(పీటీసీ, నల్లగొండ)

**విద్యార్థులకు అస్వస్థత**

మంచిర్యాల జిల్లాలోని చందనాపూర్ తెలంగాణ అర్బన్ గురుకుల పాఠశాలలో దోమల నివారణకు చేసిన ఫాగింగ్ స్ప్రే వల్ల 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. నిన్న రాత్రి జరిగిన ఈ ఘటనలో విద్యార్థుల శరీరాలపై దద్దుర్లు రావడంతో పాఠశాల యాజమాన్యం వెంటనే వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.

(పీటీసీ, మంచిర్యాల)

**కాళోజీ జయంతి**

ప్రజాకవి, కాళోజీ నారాయణరావు జయంతిని ఈరోజు తెలంగాణ భాషా దినోత్సవంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన నివాసంలో కాళోజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, కాళోజీ జయంతి సందర్భంగా రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ప్రతీ ఏటా అందించే ప్రతిష్టాత్మక కాళోజీ నారాయణరావు సాహితీ పురస్కారానికి ఈ ఏడాది ప్రముఖ కవయిత్రి , రచయిత్రి, కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవి ఎంపికయ్యారు. ఈ సాయంత్రం రవీంద్రభారతిలో జరిగే అధికారిక కార్యక్రమంలో రమాదేవికి ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.

(డెస్క్)

**<u>నెల్లుట్ల రమాదేవి</u>**

కాగా, కాళోజీ సాహితీ పురస్కారానికి ఎంపికవడం పట్ల నెల్లుట్ల రమాదేవి హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం ఓరుగల్లు వాసులందరికీ ఇస్తున్న పురస్కారం అని ఆమె ఆకాశవాణితో చెప్పారు.

( సౌండ్ బైట్: నెల్లుట్ల రమాదేవి)

(పీటీసీ, వరంగల్)

**<u>కాళోజీ-కేటీఆర్</u>**

తెలంగాణ ప్రజాకవి , వైతాళికుడు కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

(డెస్క్)

**<u>కాళోజీ-సిరిసిల్ల</u>**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కాళోజీ జయంతి వేడుకలను నేడు జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించారు. కలెక్టరేట్ లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజలకు సంబంధించిన ప్రతి ఉద్యమానికి కాళోజీ ప్రతిధ్వనిగా నిలిచారని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు.

(పీటీసీ, సిరిసిల్ల, ఆసిఫాబాద్)

**<u>వాతావరణం</u>**

రాష్ట్రంలో రేపటి నుంచి మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

(డెస్క్)

**<u>బీజేపీ కార్యవర్గం</u>**

బీజేపీ తెలంగాణ శాఖ కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది.పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు 22 మంది సభ్యులతో కూడిన కొత్త జాబితాను విడుదల చేశారు.ఇందులో ఎనిమిది మంది ఉపాధ్యక్షులు , ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఎనిమిది మంది కార్యదర్శులు ఉన్నారు.
(ఎంఎస్ఎల్)

**<u>ఆసిఫాబాద్- జాబ్ మేళా</u>**

హెటిరో కంపెనీ హైదరాబాద్ లో 200 ఉద్యోగాల భర్తీకి సంబంధించి రేపు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సెంటర్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)